


క్రైస్తవ మాసపత్రిక
క్రీ పా వా క్యము
www.preachers training school.in
డిశంబరు
2025
SONY

Editor:
**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .

1. సత్యస్వరూపియగు ఆత్మ - కె.జి. కుమార్
2. క్రైస్తవుడా నీ సహవాసము ఎవరితో - పి. చంద్రశేఖర్
3. ప్రభువుకేది ప్రీతికరమైనది - డి. శ్రీధరరావు
4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 146 - కె. సంధ్యారాణి
5. ప్రసంగ వ్యాసము క్రీస్తువిశ్వాసము ద్వారా మనలో నివసించుట- కె.జి. కుమార్

## OWNERSHIP INFORMATION:



| | |
|---|---|
| Publisher | : Dr. K.G. Kumar |
| Printer | : Mr. G. Venkateswarao |
| Owner | : Dr. K.G. Kumar |
| Printing Press | : Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : Monthly, Telugu & English |
| Nationality | : Indian |



సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా
ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711
రవీంద్రనగర్, తూరంగి
కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125
Email: kedarisetti_2000@yahoo.com
Website: www.preacherstrainingschool.in

# క్రైస్తవాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 డిశంబరు 2025 సంచిక 12


## సత్యస్వరూపియగు ఆత్మ

- డా॥ కె.జి.కుమార్

పరిశుద్ధాత్మ దేవుని విషయమై మనము మాట్లాడినచో మనకు కొంచెము వివేకము అవసరము ఎందుకనగా పరిశుద్ధాత్మ దేవుని గూర్చి క్రైస్తవ ప్రపంచములో అనేక ఆలోచనలు, అపవాదములే గాక, ఒక్కొక్క మతశాఖ ఒక్కొక్క విధముగా బోధించుట, నమ్ముట మనకందరికి తెలిసిన విషయమే. కొందరు వాక్యము ద్వారా పరిశుద్ధాత్ముడు క్రైస్తవునిలో నివచించునని, మరికొందరు పరిశుద్ధాత్మ దేవుడు స్వయంగా క్రైస్తవునిలో నివసించునని నమ్మువారు ప్రపంచమంతటా వున్నారు. నేను అమెరికాలో చదువుకొను చున్నప్పుడు ఈ వాదన విరివిగా వినబడెడివి, ఈ విషయమై క్రీస్తు సంఘములలో తమ ఆలోచనలలో రెండుగా వుండెడివారు. నేనునెరిగి ఇద్దరు ప్రముఖమైన వ్యక్తులు గౌరవనీయులు Dr.Gus Nichols (Late) మరియు గౌరవనీయులు Dr. Guy N. Woods (Late). ఈ ఇరువురు కొన్ని డెకేడ్స్ క్రైస్తవ విశ్వాసములో నాయకత్వము కలిగినవారు. వీరి మాట వేదవాక్కుగా అచ్చట క్రైస్తవులు గౌరవించుట. ఇది నేను కన్నులారా చూచి, చెవులారా విన్న విషయము. అంతే ఈ ఇరువురు కూడా పరిశుద్ధాత్మ దేవుని విషయము భిన్నాభిప్రాయములు కలిగివుండెడివారు. అయితే వీరివురు సహవాసములో అన్యోన్యముగా కలసిమెలసి వుండుట వేదికలపై కలసి ప్రసంగించుట మరియు ఒకరిని ఒకరు అమితముగా గౌరవించుకొనుట కూడా నేను చూచియున్నాను.

అయితే పరిశుద్ధాత్ముని విషయములో ఏమి వ్రాయాలనినా అది కొంచెము

ఆలోచించవలసిన విషయము. పరిశుద్ధాత్మని గూర్చి మాట్లాడుట లేక వ్రాయుటకు ముందుగా 1 కొరి. 2వ అధ్యాయమును పూర్తిగా గ్రహించిన అనుభవముతో వ్రాయుట యుక్తమని బావన. వాక్యము దేవుని నోట నుండి కలిగి పరిశుద్ధమైనది, జీవము గలిగినవి. అనగా ఒక వ్యక్తిని ఆత్మీయ మరణము నుండి రక్షించి జీవాత్మచే నింపుచు మరియెన్నటికి మరణమును చూడకుండా దేవునితో సదా జీవించు జీవవాక్యము (యోహా. 11:26). వాక్యము నమ్మువానికి రెండంచుల ఖడ్గమువంటిది అది "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించు చున్నది" (హెబ్రీ. 4:12). వాక్యము దీపము, సుత్తిలాంటిది, అగ్నిలాంటిది ఇంకా మనము చూచినట్లయిన, వాక్యము పవిత్రపరచి పరిశుద్ధపర్చును (ఎఫె. 5:27). దేవుని వాక్యము ఐక్యపర్చును (అపొ.కా. 15:15-16, 1 యోహా. 3:24). లేఖనములు గాని, వాక్యము గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి (2 పేతు. 1:21).

దేవుని వాక్యము బోధించువారు ఆ వాక్యముయొక్క మూలమును, శక్తిని గ్రహించుచున్నారా? వాక్యమును గాలికి వదలి వారి గాలి మాటలు చెప్పుచున్న కాలములో భక్తి బ్రతికి జీవమును పోసుకొనలేదు కదా. అయితే మానవ విమోచన కార్యక్రమములో పరిశుద్ధాత్ముడు మరియు వాక్యము ఎలా పనిచేయునో మనము ముందుగా తెలుసుకొనవలెను. మానవుడ్ని కేవలము మతము, విశ్వాసము, మూఢభక్తి మనుష్యులను పరమునకు కొనుపోవు.

యోహాను సువార్త 3:5 "ఒకడు నీటిమూలముగాను, ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" ఈ సంభాషణము నికొదేమునకును ప్రభువైన క్రీస్తునకు మధ్య జరిగిన సంగతి విదితమే గాని ఇందు వున్న అర్థమును ఎవరు గ్రహించిరి? చూడుము. నీటిమూలముగా జన్మించుట అనగా బాప్తిస్మములో సమాధి చేయబడి పైకి లేచుట, ఇది ప్రారంభము దేవుని రాజ్యప్రవేశమునకు కదా? (అయితే కొందరు బాప్తిస్మమును నిషేధించుట, అది నిష్ప్రయోజనము అయితే మారుమనస్సు విశ్వాసము ముఖ్యమని ప్రముఖమైనవారు "షిప్స్"లో బోధించుచున్నారు. తెల్లని బట్టలు, భాషలు మాట్లాడుట

రక్షణకు గుర్తుగా హోలీరోలర్స్ భావించుచున్నారు. 'బీఫ్' తినకపోతే రక్షణ లేదని ఒక అవివేకి బోధించుచున్నాడు. ఇంకొకవివేకి 'పంది' మాంసము తింటే నరకమునకు పోతారు అణి బోధించుచున్నారు. ఇది ఎంత అవివేకము 'కు' సంస్కారము. దేవుని వాక్యము, ప్రార్థన సమస్త కల్మషమును శుద్ధి చేయునని తెలియజేయుట ఈ సంస్కార హీనులకు తెలియదు కాబోలు (అపొ.కా. 10:12-16, కొల. 4:4-5, తీతు 1:15,16). ఒకడు దేవుని రాజ్యములో ప్రవేశము కొరకు నీటి బాప్తిస్మము అవసరము (బాప్తిస్మము అనగా మునుగుట, మనుగునట్లు ముంచుట, నీటి సమాధి అని అర్థము).

దేవుని రాజ్యప్రవేశమునకు మొదటిది నీటి బాప్తిస్మము ఇది జరిగిన పిదపనే ఆత్మ మూలముగాను జన్మించుటవలన దేవుని రాజ్యప్రవేశమున పూర్తి హక్కు లభించును. అయితే ఆత్మమూలముగా జన్మించుట అనగా నేమిటో మీకు తెలియదుగాన దేవుని వాక్యమునందు వివరించబడెను.

మారుమనస్సు ముందా? విశ్వాసముందాయని క్రైస్తవులు ఒకరిని ఒకరు ప్రశ్నింతురు. అయితే విశ్వాసమే ముందుగా గుర్తించవలసి యున్నది ఎందుకనగా "విశ్వసింపనివాడు ఎట్లు నమ్మును? నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును" (రోమా 10:10). దేవుని వాక్యమును విన్న మనుష్యుడులో ఆ వాక్యము పనిచేసిన యెడల అనగా పనిచేయ నిచ్చినయెడల, ఆ నమ్మిక విశ్వాసముగా మారును. ఆ విశ్వాసము మారుమనస్సును కలుగజేయును అనగా ఒకవైపునుండి వేరొకవైపుకు తిరుగుట (1 థెస్స. 1:10). ఆ తిరుగుటలో "నీతి"యనునది ప్రవేశించును. అప్పుడు ఆ నీతి ద్వారా పరిశుద్ధాత్మకు పరిపూర్ణముగా అవ్యక్తి లోనగును. అందువలన అతడు దుర్నీతిని విడచి పరిశుద్ధాత్ముని ద్వారా నీతిలోనికి నడిపించబడి దేవుని మార్గమును పరిపూర్ణముగా గ్రహించి రెండు విషయములలో పరిశుద్ధాత్ముడు వానిని నడిపించును. ముందుగా ఆత్మచేత పరిశుద్ధపరచినవారై (2 థెస్స. 2:13) క్రీస్తు శరీరము, రాజ్యములోనికి, క్రీస్తు సంఘమన శరీరములోనికి నడిపించబడును.

ఆత్మచేత ఈ మార్గము నడిపించబడుటకు "మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసినవారమైతిమి" (1 కొరి. 12:13). ఇచ్చట శరీరము ఒక్కటే లేక ఒకే శరీరము అనగా క్రీస్తుకు వున్న శరీరము ఒక్కటే గాని అనేక శరీరములు

లేవని అర్ధము (ఎఫె. 4:4). శరీరము అనగా సంఘము (కొల. 1:18,24). సంఘము అనగా పవిత్రురాలైన కన్యక (2కొ.11:2) (హోషే. 2:19-20). ఈ ఒకే శరీరములోనికి బాప్తిస్మము ఆత్మవలన జరుగునని 1 కొరి. 12:13లో స్పష్టముగాను ఒకడు ఆ విధముగా నీటి బాప్తిస్మము పొంది నీతిని వెంబడించువానిని ఆత్మ శుద్ధి చేయును ఇది జరుగు విధానము ఏమనగా.

"మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు" (ఎఫె. 1:13-14). "సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారైయుండి" (1 పేతు. 1:23c). "ఆయన (దేవుడు), మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు" (1 తిమో. 2:4). మానవుడు రక్షింపబడుటకు దేవుని సంకల్పము ఎవరైతే సత్యమును నమ్ముదురో వారిని ఆత్మ పరిశుద్ధపర్చుటవలన రక్షింపబడుదురు (2 థెస్స. 2:13) బాప్తిస్మము పొందినవారికి పరిశుద్ధాత్మ నూతన స్వభావము అనుగ్రహించును (తీతు 3:5). నిత్యజీవము ఒక పరిశుద్ధాత్మ కలిగినవారికే (తీతు 3:7). యోహాను 3:5లో రెండవదియైన ఆత్మ బాప్తిస్మముయొక్క విధానము. పరిశుద్ధాత్మ కలిగిన క్రైస్తవుడు ఎన్నడు అసత్యవాదిగా పరిశుద్ధాత్ముడు నిలువబెట్టడు గాన అతడు నిశ్చయము నిత్యజీవము పొందును. ఇతడు ఆరాధించు విధానమును చూడుము.

(మిగతా తరువాయి సంచికలో)

ప్రభువునందు ప్రియులైన కృపావాక్యము పాఠకులందరికి యేసుక్రీస్తు ఘనమైన నామమున అందరికీ వందనములు. నేటి కాలములో కొందరు క్రైస్తవుల సహవాసము, లోకస్థులతోను, రాజకీయ నాయకులతోను, ఇహలోకపు భోగస్థులతోను ఉన్నది. అట్టివారితో కలసి,మెలసి యుందురు. ఎక్కువ సమయము వారితో గడుపుదురు. వారితో సహవాసము చేయుట ఎంతో గొప్ప భాగ్యమని తలంచెదరు. కానీ "మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను ఉన్నది" (1 యోహా. 1:3). దేవుడు వెలుగై యున్నాడు; ఆయనయందు చీకటి (పాపము) ఎంత మాత్రమును లేదు. ఆయనతో కూడ సహవాసము గలవారమని చెప్పుకొని చీకటి (పాపము)లో నడిచిన యెడల మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము. అయితే ఆయన వెలుగులో (రక్షణ)నున్న ప్రకారము మనమును వెలుగులో నడచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము" (1 యోహా. 1:7,8). అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును.

ప్రతివాడు ఏ స్థితిలో పిలువబడెనో ఆ స్థితిలోనే యుండవలెను. దాసుడవై యుండగా పిలువబడితివా? చింతపడవద్దు గాని స్వతంత్రుడవగుటకు శక్తి కలిగిన యెడల, స్వతంత్రుడవగుట మరి మంచిది ..... ప్రతి మనుష్యుడును ఏ స్థితిలో పిలువబడునో ఆ స్థితిలోనే దేవునితో (సహవాసము కలిగి) ఉండవలెను (1 కొరి. 7:20-21,24).

## 1. దేవునితో సహవాసము చేసి ఆశీర్వదించబడినవారు

ఎ. **దానియేలు:-** బబులోను రాజ్యమంతటిపైన 120మంది అధిపతులను రాజైన దర్యావేషు నియమించెను. ఆ నూట ఇరువది అధిపతులపైన ముగ్గురిని ప్రధానులనుగా నియమించెను; ఆ ముగ్గురిలో దానియేలు ముఖ్యుడు .... ఈ దానియేలు అతిశ్రేష్టమైన బుద్ధిగలవాడై ప్రధానులలోను అధిపతులలోను ప్రఖ్యాతి నొందియుండెను గనుక రాజ్యమంతటిమీద అతన్ని నియమింపవలెనని రాజు ఉద్దేశించెను. అందుకా ప్రధానులును అధిపతులును రాజ్యపాలన విషయములో

దానియేలుమీద ఏదైన ఒక నింద మోపవలెనని యుండి తగిన హేతువు కనిపెట్టుచుండిరి గాని దానియేలు నమ్మకస్థుడైన యే నేరమైనను ఏ తప్పయినను చేయువాడు కాడు గనుక దానియేలులో తప్పయినను లోపమైనను కనుగొనలేకపోయిరి (దాని. 6:1-4). కనుక అట్టివారందరు ఒక యోచన చేసిరి. ఎట్లనగా 30 రోజులవరకు రాజునొద్ద తప్ప మరి ఏ దేవునియొద్దనైనను మానవునియొద్దనైనను ఎవడును ఏ మనవి చేయకూడదు. ఎవడైనను చేసిన యెడల వాడు సింహముల గుహలో పడద్రోయబడును అని రాజుచేత శాసనము ఒకటి పుట్టించి దానిమీద సంతకము చేయమని మనవి చేసిరి. కాగా రాజగు దర్యావేషు శాసనము వ్రాయించి సంతకము చేసెను (దాని. 6:7-9). ఇట్టి శాసనము సంతకము చేయబడెనని దానియేలు తెలిసికొనినను అతడు తన ఇంటికి వెళ్లి, యధాప్రకారముగా అనుదినము ముమ్మారు మోకాళ్ళూని, తన ఇంటి పై గది కిటికీలు యెరూషలేము తట్టుకు తెరువబడియుండగా తన దేవునికి ప్రార్ధన చేయుచూ ఆయనను స్తుతించుచు వచ్చెను (దాని. 7:10). దానియేలును పట్టుకొని బంట్రోతులు సింహముల గుహలో పడద్రోసిరి. దేవుడు సింహములు దానియేలునకు ఏ హానియు చేయకుండ వాటి నోళ్లు మూయించెను. ~~ఈ~~లాగు దానియేలు దేవునితో చక్కని సహవాసము కల్గియుండి ఆశీర్వదించబడెను (దాని. 6:16-24).

**బి. <u>హనోకు</u>:-** హనోకు మెతుషెలను కనిన తరువాత 300 ఏండ్లు దేవునితో నడుచుచు కుమారులను కుమార్తెలను కనుచూ దేవునితో సహవాసము కల్గి ఆశీర్వదించబడెను. హనోకు దినములన్నియు 365 ఏండ్లు హనోకు దేవునితో నడిచిన తరువాత దేవుడతని తీసుకొనిపోయెను గనుక అతడు లేకపోయెను (ఆది. 5:21-24).

విశ్వాసమునుబట్టి హనోకు మరణము చూడకుండునట్లు కొనిపోబడెను, అతడు కొనిపోబడక మునుపు దేవునికి ఇష్టుడై యుండెనని సాక్ష్యము పొందెను; కాగా దేవుడతని కొనిపోయెను గనుక అతడు కనబడలేదు. హనోకు 300 సం॥లు దేవునితో నడచెను అనగా దేవునితో సహవాసము చేసెను అందుకు ప్రతిఫలముగా మరణము చూడకుండా దేవునియొద్దకు కొనిపోబడెను (హెబ్రీ 11:5-6).

**సి. నోవహు:-** హృదయముయొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను. అటువంటి చెడ్డ ప్రజలమధ్య నోవహు దేవునితో సహవాసము చేసి విశ్వాసులకు మాదిరిగా యుండెను (ఆది. 6:9-10). నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడునై యుండెను నోవహు దేవునితో కూడ నడిచినవాడు. భూమిమీద సమస్త శరీరులు తమ మార్గమును చెరిపివేసుకొని యుండిరి (ఆది. 6:11-12). అట్టి ప్రజలతో నోవహు సహవాసము చేయక దేవునితో సహవాసము చేసెను (హెబ్రీ 11:6-7). మనలో ఉన్న చెడ్డతలంపులను మానివేయవలెను (కొల. 3:5).

**డి. మోషే:-** మోషే పెద్దవాడైనప్పుడు విశ్వాసమునుబట్టి ఐగుప్తు (భోగ, భాగ్యములను) ధనముకంటె క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని యెంచుకొని అల్పకాలము పాపభోగము అనుభవించుటకంటె దేవుని ప్రజలతో సహవాసము చేయుట, మరియు దేవునితో సహవాసము చేయుట మేలని మోషే తలంచెను. ఏలయనగా అతడు ప్రతిఫలముగా కలుగబోవు బహుమానమందు దృష్టి యుంచెను (హెబ్రీ 11:24-27). ఐగుప్తు దేశ సాంప్రదాయములను, పాటించక దేవునితో సహవాసము చేయుట గొప్ప భాగ్యముగా ఎంచుకొనెను. మోషేవలె మనమును ~~ఈ~~ లోకసంపదలకంటె పరలోకములో దేవుడు మనకిచ్చు నిత్యజీవమును ప్రేమించాలి.

**ఇ. నినెవె పట్టణస్థులు:-** వీరు దేవుని దృష్టికి దోషులు, దేవునిమీద తిరుగుబాటు చేసినవారు గనుక దేవుడు వీరిని, వీరి పట్టణమును నాశనము చేయనుద్దేశించెను (యోహా. 1:1-2). నీనెవె మహాపట్టణము 120వేలకంటె ఎక్కువై కుడియెడమలు ఎరుగని జనమును బహుపశువులు గల మహాపట్టణము. యోనా ప్రకటించిన తరువాత నీనెవే పట్టణస్తులు తమ తప్పును తాము గ్రహించిరి. దేవుని ఆజ్ఞను పాటించిరి. నీనెవే పట్టణపువారు దేవునియందు విశ్వాసముంచి ఉపవాసదినము చాటించి ఘనులేమి అల్పులేమి అందరును గోనెపట్ట కట్టుకొని మారుమనస్సు నొంది దేవునితో సహవాసము చేయుటకు ఇష్టపడిరి.

మానవులు దేవుని మరచి స్వార్థప్రియులైనపుడు, దేవుడు పత్రికల ద్వారానో, సేవకుల ద్వారానో తన చిత్తమును తెలియజేయును. ఆ సువార్తను విని, విశ్వసించి,

తద్వారా మారుమనస్సును పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందినచో ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహా. 1:9).

2. **యేసుతో సహవాసము:-** క్రైస్తవులంతా వారములోని మొదటి దినమైన ఆదివారమున ఆత్మతోను, సత్యముతోను ఆరాధించుటకు ఒకచోట కూడుకుంటారు. ఒక అద్దె భవనములోగాని, సొంత భవనములోని గాని, సంఘసభ్యుల గృహములలో సమాజముగా కూడి ఆరాధింతురు. క్రైస్తవులంతా ఆదివారపు ఆరాధనలో ఒకరితో ఒకరు సహవసించుటకు ఒకచోట కూడుకుంటారు. వీరు అపొస్తలుల బోధయందును, ప్రార్ధన చేయుటయందును, రొట్టె విరుచుటయందును ఎడతెగక యుందురు (అపొ.కా. 2:42).

ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించెదరు (ఎఫె. 5:19, కొల. 3:16). ప్రతి ఆదివారమున ప్రతివాడు తాను వర్ధిల్లినకొలది తనయొద్ద కొంత సొమ్ము నిలువచేయవలెను (1 కొరి. 16:1,2). కేవలము ఒక్క ఆదివారమున మాత్రమే కాదు మన నిత్యము ప్రభువు సహవాసము కల్గియుండవలెను.

ప్రియమైన పాఠకులారా 2025 సంవత్సరం గతించిపోవుచున్నది. గత సంవత్సరములో దేవుడు మనలను కాచికాపాడారు. ఆయన చేసిన ప్రతి మేలుకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించాలి విశ్వాస విధేయతలతో ఈ నూతన సంవత్సరంలో ప్రభువుకు లోబడి ఆయన మార్గాన కొనసాగాలి. ఈనాడు చాలామంది ధ్యేయం ధనం ఎలా సంపాదించాలి, ఆ ధనంతో వేటిని కొని ఆనందంగా జీవించవచ్చునో అని ఆలోచిస్తూ తమ సమయాన్ని పాడుచేసుకొంటున్నారు. ప్రియులారా మీరందరూ ఆలోచించి దేవునితో సహవాసము చేయుటకు మంచి తీర్మానము చేసుకొండి. ఈ నూతన సంవత్సరము 2026లో దేవుడు మీకందరికి ఆయురారోగ్యం ఐశ్వర్యాలు నిండుగ మెండుగ దేవుడు దయ చేయగలడని నా ప్రార్ధన. అందరికి నా వందనములు.

# “ప్రభువుకేది ప్రీతికరమైనది”

డి. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవాక్యము:** ఎఫె. 5:8-10

**పరిచయము:**

ప్రభువునందు ప్రియమైన “కృపావాక్యము” పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున అందరికి వందనములు. దేవుని మహాకృపనుబట్టి అందరు బాగున్నారని తలంచుచున్నాము.

ముఖ్యముగా మన ధ్యాన అంశమును గమనించినట్లయితే “ప్రభువునకు ఏది ప్రీతికరమైనది” అనే విషయంలో కొన్నింటిని పరిశీలించుదుము. ఏమిటి అవి?

1. **ఆత్మతో సత్యముతో ఆరాధించుట (యోహా. 4:24):-** అనేక ఆరాధనలు మనము చూచుచున్నాము తెలియబడిన ఆరాధన, వ్యర్థ ఆరాధన, స్వేచ్ఛ ఆరాధన, సత్య ఆరాధన వీటిలో దేవుడు కోరే ఒకే ఒక ఆరాధన సత్య ఆరాధన. కనుక ఎవరైతే ఈ ప్రకారము ఆరాధిస్తారో వారు దేవునికి ప్రీతికరమైనది చేసినవారు. ఈ విధముగా జరిగించిన ఆరాధన బలులు, నైవేద్యములు, అర్పణలు అర్పించు ఆరాధనకంటే శ్రేష్టమైనది. అట్టివారు కావలెనని దేవుడు కోరుచున్నాడు.

2. **వెలుగు సంబంధులవలె నడుచుకొనుట (ఎఫె. 5:8-10):-** పూర్వమందు చీకటియై యున్నారు ఇప్పుడు ప్రభువునందు వెలుగై యున్నారు కనుక వెలుగు ఫలము మంచితనము, నీతి, సత్యమును వాటిలో కనబడుచున్నది గనుక ఇట్టివి మన ప్రభువునకు ప్రీతికరమైనవిగా గ్రహించవలసినవారమై యున్నాము. మనము వెలుగు సంబంధులవలె నడిచినట్లయితే ప్రభువునకు ప్రీతికరమైనది చేయుచున్నాము (1 యోహా. 1:7-9)

3. **విరిగిన హృదయము (కీ. 34:18, 51:17):-** విరిగిన హృదయము గలవారికి యెహోవా ఆసన్నుడు నలిగిన మనస్సు గలవారిని ఆయన రక్షించును. నలిగిన హృదయమును యెహోవా అలక్ష్యము చేయడు. కనుక దేవునికి విరిగిన హృదయము, నలిగిన మనస్సు దేవునికి ఎంతో ప్రీతికరము (కీ. 69:31).

4. **ప్రీతికరమైన సేవ (హెబ్రీ 12:28):-** దేవునికి ప్రీతికరమైన సేవ ఏలా వుండును

అనగా క్రీస్తు బోధను అనుసరించి ఉండును వాక్యము చెప్పినట్టుగా చేయును. ఇష్టానుసారముగా మానవ కల్పితాలను, అబద్ధ బోధలను, అబద్ధ బోధకులను లేనివాటిని అనుసరించి ఉండదు. కనుక ప్రభువు బోధ ప్రకారము చేయువారు ప్రీతికరమైన సేవ చేయువారై యున్నారము (యోహా. 14:15).

5. **నశించు ఆత్మలను రక్షించుట (లూకా 19:10):-** నశించినదానిని వెదకి రక్షించుటకు క్రీస్తు లోకమునకు వచ్చెను. సువార్తను ప్రకటించుట క్రీస్తు అపొస్తులులను, మనకు ఆజ్ఞాపించిన సంగతి మత్తయి 28:19-20, మార్కు 16:15-16 సువార్త ప్రకటన ద్వారా పాపి రక్షించబడిన యెడల యేసుక్రీస్తు సిలువపై మరణించెను ఆయన మన అందరి నిమిత్తము దేవునికి ప్రీతికరమైన బలి అర్పించెను (హెబ్రీ 9:12-14).

6. **యదార్ధ హృదయము (ఆది. 20:5-6):-** అబ్రాహాము మంచి విశ్వాసము కలిగినవానిగా ఉన్నాడు అతడు దేవుని యెడల ఎంతో యదార్ధముగా ప్రవర్తించెను అందువలన అబ్రాహాము విశ్వాసులకు తండ్రి అని పేరు పొందెను. కారణము దేవునికి ప్రీతికరమైనవాటిని జరిగించెను. అందువలన అతని పేరు క్రొత్తనిబంధనయందు కూడా ప్రస్తావించెను (హెబ్రీ 11:8-12).

7. **వర్ధిల్లినకొలది దేవునికి ఇచ్చుట (2 కొరి. 9:6-9):-** దేవునికి వర్ధిల్లినకొలది ఇచ్చుట, సంతోషముగా ఇచ్చుట, సణుగుకొనకుండా ఇచ్చుట, హృదయములో నిశ్చయించుకొన్న ప్రకరాము దేవునికి ఇచ్చుట ఎంతో ప్రీతికరమైనది.

ఇవియుగాక ఆత్మీయఫలములు ఫలించుట, సత్క్రియలు చేయుట మొదలగునవి దేవునికి ఎంతో ప్రీతికరమైనది. మనకు మనము ప్రశ్నించుకుందుము. మనము ప్రభువునకు ప్రీతికరమైన సేవ చేయుచున్నామా? ఎందుకనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు (హెబ్రీ 12:28). కనుక దేవునికి ప్రీతికరమైన సేవ చేయుదుము. అట్టి మనస్సు దేవుడు అందరికి దయచేయును గాక. అందరికి వందనములు

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!–146

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు.

భక్తిలోని భాగముగా అనుదినము బైబిలు పఠనము చేయుట లేక ధ్యానించుట.

దుష్టుల ఆలోచన చొప్పున నడువక పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటి కాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును అతడు చేయునదంతయు సఫలమగును (కీర్త 1:1-3).

ప్రియులారా ఇక్కడ కీర్తనాకారుడు చెప్పియున్న అమూల్యమైన మాటలను మనం గమనించినప్పుడు యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు.

ప్రస్తుత దినాల్లో కనీసం రోజుకు 10 నిముషాలు బైబిలు చదువుటకు కేటాయించేవారు చాలా అరుదు అని మనం చెప్పుకోవచ్చును. కారణమేమనగా మన సమయాన్ని, మన ధనాన్ని మన మనస్సును సాతానుడు దొంగిలిస్తున్నాడు.

మనం దేవుని కొరకు ఆయన మనకు ఇచ్చిన ఆ పరిశుద్ధ గ్రంథం కొరకు కనీసం 10 నిముషాలు కూడా కేటాయించలేని దౌర్భాగ్యపు స్థితిలో నేడు మనందరము వుండుట చాలా విచారకరము.

గంటలు గంటలు సెల్‌ఫోనులో వీడియోలు చూస్తుంటాము లేక టి.వి లో వచ్చే సీరియల్స్ కొరకు సినిమాల కొరకు సమయాన్ని వెచ్చిస్తుంటాము. కాని దేవుని కొరకు సమయాన్ని కేటాయించలేకపోవుచున్నాము.

మనము దేవుని వాక్యమును ధ్యానించాలి అంతమాత్రమే కాక ధ్యానించిన దానిని మన జీవితములలో అన్వయించుకోవాలి లేకపోతే మనం బైబిలు చదువుట వృధానే అవుతుంది. చాలామంది మతశాఖలవారు బైబిలును గంటల తరబడి చదువుతూ వుంటారు కాని దాని అర్థమును, భావమును గ్రహించరు వారి అయ్యగారు ఏది బోధిస్తే అదే వారు నమ్ముతారు.

వీరు థెస్సలొనీకలో ఉన్న వారికంటె ఘనులైయుండిరి గనుక ఆసక్తితో

వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి (అపొ.కా. 17:11).

సోదరీ బెరయలో వున్న స్త్రీలయొక్క ఆసక్తిని చూడుడి వారికి దేవునిపట్ల, ఆయన వాక్యము పట్ల వున్న శ్రద్ధ ఎంత గొప్పదో కదా!

వారు ఆసక్తితో వాక్యమును వినుట మాత్రమేకాక పౌలు, సీలలు చెప్పిన సంగతులు అలాగున వున్నవో లేవో అని ప్రతిదినము కూడా వారు లేఖనములను పరిశీలించి నట్లుగా మనం గమనించవచ్చు. ఈ దినములలో ఇలాంటి ఆసక్తి విశ్వాసులలోను లేదు అలాగుననే సువార్తికుని కుటుంబములలోను అది కనబడుటలేదు.

ఎంతసేపు ఒకరిని మించి ఒకరు పోటి పడీ మరి మా పిల్లలను వారి పిల్లలకంటే కూడా ఎక్కువ చదివిపించాలి, వారికంటే ఎక్కువ ప్యాకేజి నా పిల్లలకు రావాలి లేకపోతే ఏ అమెరికాలో, ఆస్ట్రేలియాలోనో వారు స్థిరపడాలి. వారిని గూర్చి మేము అందరికి గొప్పగా చెప్పుకోవాలి అనగా మా అమ్మాయి డాక్టరండి అమెరికాలో వుంది, మా అబ్బాయి ఇంజనీరండి ఆస్ట్రేలియాలో వున్నాడు లేక రష్యాలో వున్నాడని గొప్పగా చెప్పుకోవాలనే తల్లిదండ్రులు అనుకుంటున్నారు కాని నా బిడ్డలకు దేవుని భయం వున్నదా వారికి వాక్యముపట్ల ఆసక్తి వున్నదా వారిని అలాగున నేను పెంచ గలుగుచున్నానా? ఎంతసేపు వారికి భౌతికంగా మంచి జీవితాన్ని ఇవ్వుట కొరకే చూస్తున్నాను కాని శాశ్వతమైనటువంటి పరలోకమును పొందుటకు వారికి నేను మార్గాన్ని చూపిస్తున్నానా? అని ఏ ఒక్క తల్లిదండ్రులు అనుకొనుటలేదు ఈ దినములలో.

యౌవ్వనస్థులు దేనిచేత తమ నడత శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా? నా పూర్ణహృదయముతో నిన్ను వెదకియున్నాను నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము. నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను (కీ. 119:9-11).

యౌవ్వనస్థులు పాపం చేయకుండా కాపాడేది ఏమిటంటే దేవుని వాక్యమే అని బైబిలు మనకు చాలా స్పష్టముగా బెబుతుంది. నిజమే వాక్యమును మనం ఎల్లప్పుడూ హృదయములో వుంచుకున్నప్పుడు యోసేపువలే పాపం నుండి దూరంగా పారిపోగలము. అప్పుడు దేవుని ఆశీర్వాదములను మనం పొందుకుంటాము అని గుర్తెరిగి ముందుకు సాగుదాం.

## క్రీస్తు విశ్వాసము ద్వారా మనలో నివసించుట

ఎఫె. 3:14-21, 2 కొరి. 13:5

బైబిల్‌లో విశ్వాసమును గూర్చి నాలుగు విధములుగా చెప్పబడినది.

1) క్రియలు లేని విశ్వాసము మృతము. యాకో. 2:17

2) దయ్యములు కూడా నమ్ముచున్నవి. యాకో. 2:19

3) వ్యర్థమైన విశ్వాసము లేక ఉపయోగము లేని విశ్వాసము. మత్త. 7:21-23

4) రక్షించు విశ్వాసము. ఎఫె. 2:8-10

ప్రపంచ క్రైస్తవ్యములో 45000 వివిధములైన విశ్వాసములు ఉన్నట్లు పండితులు గ్రహించిరి. అయితే క్రైస్తవ్యము ముఖ్యముగా మూడు గుంపులుగా విభజింపబడినది. 1) కేథలిక్ 2) ప్రొటెస్టెంట్స్ 3) క్రీస్తు సంఘము

1) విశ్వాసము నిర్వచింపబడిన విధము. హెబ్రీ. 11:1

2) విశ్వాసము ద్వారా క్రీస్తు మనలో నివసించుట. ఎఫె. 3:17

3) విశ్వాసమువలన క్రీస్తు మనలో నివాసము చేయును. యోహా. 14:23

4) విశ్వాసము గలవాడు ప్రభువు చెప్పిన ప్రకారము నడుచుకొనుట అవసరము. లూకా 6:46

5) క్రీస్తు మనయందు నివసించుటకు కావలసినవి. 1 యోహా. 2:24, 4:16
   ఎ) విశ్వాసము, బి) ప్రేమ, సి) ప్రభురాత్రి భోజనము చేయుట ద్వారా. యోహా. 6:52

6) దేవుని నివాసము మనుష్యుల మధ్య ఉన్నది. ప్రక. 21:3

7) విశ్వాసము ద్వారా దేవునితో కలసి భోజనము చేయుట. ప్రక. 3:21-22

8) క్రీస్తు మీ విశ్వాసములలో విశ్వాసము ద్వారా నివసించునట్లు
   ఎ) క్రీస్తు ఆత్మ ద్వారా. రోమా 8:12-17
   బి) మన హృదయములలో పాపముతో పోరాడును
   సి) మనము ఒకనికి ఒకరము ప్రేమపూర్వకముగా పరిచర్య చేయగలము. గల. 5:13-26

9) ఎట్లనగా :

ఎ) పాపములు ఒప్పుకొనుట మూలముగా. అపొ.కా. 2:38

బి) బాప్తిస్మములలో క్రీస్తును ధరించుకొనుటవలన. గల. 3:27

సి) పరిశుద్ధ జీవితము కలిగియుండుటవలన.

డి) పరిశుద్ధులుగా జీవించుటకు క్రీస్తును మన హృదయములో నివసింపచేయుట

ఇ) 1 పేతు. 1:14-16

10)పరిశుద్ధమైన జీవితము గడపడానికి

ఎ) దేవునికి మొదటి స్ధానమిచ్చుట మత్త 6:33, కొల 3:1-4

బి) ప్రభువుపై దృష్టి ఉంచుట హెబ్రీ. 12:2

సి) ప్రభువుపై ఆధారపడుట సామె 3:5-10

డి) వీటి సాధనకు

1) ప్రార్ధన : 1) తండ్రిని స్తుతించుట 2) పాపములు ఒప్పుకొనుట 3) ఆశీర్వాదములు అడుగుట

2) బైబిలు చదువుట : నీవు బైబిలు చదివినప్పుడు అందుగల మాటలను గ్రహించి జీవించుట హెబ్రీ 2:1

3) వివేచన : మంచి చెడ్డల మధ్య గల వ్యత్యాసమును గ్రహించి మేలును, మంచిని చేయుట యాకొ. 4:17

4) పరిశుద్ధత, నీతిని వెంటాడుము. సామె.12:28

ఇ) మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. ఎఫె. 2:8

ఎఫ్) వారు చీకటిలోనుండి వెలుగులోనికి సాతాను అధికారమునుండి దేవుని వైపునకు తిరిగి నా యందలి విశ్వాసముచేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను. అపొ.కా. 26:18

జి) 1 పేతు. 4:8-11

హెచ్)సహోదరులారా జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసములేని దుష్టహృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి. తెరచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను. హెబ్రీ 3:10

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ **(D.Th.)** లేదా 2 సం॥ **(B.Th.)** తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ **(D.Th.)** లేదా 3 సం॥ **(B.B.S. or B.D.)** ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

**నెలసరి స్టైఫండ్ రూ.800**

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయబడును**

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి
డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
సెల్: 9849031095, 9441754711
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.in

ప్రవేశం ఉచితము

# నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్

# (ప్రతి నెల ఆఖరివారము)

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు,

అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

**కోర్స్ కాలపరిమితి : 2 సం॥లు**

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**నెలసరి స్టైఫండ్ రూ. 1000**

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొని రావలెను**

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**


**ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి**

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

సెల్: 9849031095, 9441754711

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.in

# బైబిల్ విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

### మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 2 సం॥లు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**గమనిక** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి తీసుకొన్నట్లయితే 1వ సెమిస్టర్ బుక్స్ రూ.750 అగును లేక ఈ దిగువ నెంబర్‌కి రూ.850 పే చేసిన యెడల మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు. దీనికి ఎటువంటి స్టైఫండ్ ఇవ్వబడదు.

**Phone Pay or Google Pay**

**9441754711 Devisetti Sathish Naidu**

**మరియు మీ అడ్రస్ వాట్సప్‌లో పంపించగలరు**

సెమిస్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము. గురువారం మధ్యాహ్నంతో పరీక్షలు అగును. మధ్యాహ్నం భోజనము చేసి వెళ్ళిపోవచ్చును.